నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

మార్కెట్‌ను సందర్శించిన చైర్మన్


స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ మల్లేశం తో కలిసి నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి శ్రద్ధానంద్ గంజ్‌లో గల కూరగాయల మార్కెట్ ని సందర్శించి నూతనంగా నిర్మించబోయే షాపుల స్థలమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ అపర్ణ, ఈఈ గణేష్, లాబన్ పాల్గొన్నారు.

ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు టీయూ విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జనవరి 26వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ ఉత్సవాలలో తెలంగాణ యూనివర్సిటీ నుంచి ఆర్మూర్ డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం సుమలత ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎంపికైనట్లు ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొ.రవీందర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆమెతో పాటు మహారాష్ట్రలో నిర్వహించిన పరేడ్‌లో పాల్గొన్న వాలంటీర్స్ తరుణ్, సింధువిజను వీసీ ప్రొ.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి అభినందించారు. జల్గాన్‌లో నిర్వహించిన ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్లో ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జనవరి 26న ఢిల్లీ లో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ లో పాల్గొంటారని ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరాలి

- సమిష్టి సహకారంతో లక్ష్యాలు చేరుకోవాలి
- దిశ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్

నవతెలంగాణ-కామారెడ్డి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమిష్టి సహకారంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 18వ లోకసభ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారీగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. దిశ సమావేశంలో వ్యవసాయం, విద్య గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, ఉద్యాన పట్టు పరిశ్రమ, గనులు భూగర్భ శాఖ, సిఎస్సి, పురపాలక, నీటి పారుదల,మార్కెటింగ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, పంచాయతీ, రోడ్లు భవనాలు, జాతీయ రహదారులు, గృహ నిర్మాణం, ప్రజారోగ్యం, మేప్మ, రెవిన్యూ వైద్య ఆరోగ్యం శాఖలపై ఆయా శాఖాధికారులు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 1,47,670 మంది రైతులకు రూ. 531.6 కోట్లు జమచేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 9.68 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ కింద ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకు 2,535 పనులను 37.65 లక్షల పనిదినాలు గుర్తించి రూ.73 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో 1,64,397 మంది లబ్ది దారులకు వివిధ రకాల పింఛన్ల రూపేణా రూ.36 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద నైపున్యాభి వృద్ధి ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 15 పనులను 61.25 కోట్ల అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు.



దిశ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సురేశ్ షెట్కార్

జిల్లాలోని 1193 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 50957 మంది పిల్లలకు, 6689 మంది గర్భిణీలకు, 5645 మంది బాలింతలకు అనుబంధ పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పోషణ్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పురపాలక సంఘాల ద్వారా సచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఆర్. ఆర్. ఆర్. కింద జిల్లాలో 65 పనులను 27.38 కోట్లతో పనులు చేపట్టి, ఇప్పటి వరకు 55 పనులు పూర్తిచేసి 16.63 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం కింద పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపి ల్యాడ్స్ గ్రాంట్ కింద ఇప్పటి వరకు 43 పనులు పూర్తిచేసి 59.37 లక్షలు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో గల జాతీయ రహదారులపై రోడ్డు సేఫ్టీ కింద అండర్ బ్రిడ్జి, ఇంప్రూవ్మెంట్ పనులు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. 'ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద 1168 ఇళ్ల నిర్మాణాలకు గాను 1167 పూర్తయ్యాయి. పి. ఎం. స్వానిది కింద వీధి వ్యాపారులకు బ్యాంకుల నుండి రుణాలు అందజేశాము. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్, జననీ శిశు సురక్ష కార్యక్రమాలు చేపట్టాం. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గర్భిణీలకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల సరఫరా, ఉచిత కాన్పు, ఉచిత భోజనం, ఉచిత రవాణా కల్పించినట్లు' చెప్పారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 23 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్లు తెలిపారు.

దిశ సమావేశంలో కామరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీకి ప్రత్యేక ఎంపీ నిధులు కేటాయించాలని, కామారెడ్డికి ఒక జెసిబి తో పాటు చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు అవసరమని, ఇందిరా గాంధీ స్టేడియంలో రన్నింగ్ ట్రాక్ లేక అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వీటి అన్నిటి కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఎంపీనీ ఆమె కోరారు. .ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కే. వెంకట రమణా రెడ్డి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, గంగాధర్, శ్రీకాంత్, దిశ కమిటీ సభ్యులు నర్షియ నాయక్ జాదవ్, దేశ్ముఖ్ రాజు, నరేష్, పి.కవిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


హాజరైన వవిధ శాఖల అధికారులు


మాట్లాడుతున్న చంద్రశేఖర్

శివాజీ చాటన్ బట్టి కార్మికులు సీఐటీయూలో చేరిక

- కార్మికుల సంక్షేమానికి రాజీలేని పోరాటాలు
- సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-భిక్కనూర్

కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల కోసం సీఐటీయూ రాజీలేని పోరాటం చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న శివాజీ బీడీ కంపెనీకి చెందిన బట్టి కార్మికులు శనివారం సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేరారు. కార్మికుల కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సిఐటియులో చేరినట్లు కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ నిరంతరం కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందని, కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరంతరం పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఆ పోరాటాలకు జిల్లాలో కార్మికులందరూ ఆకర్షితులై చేరికలు పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ జిల్లాలో బీడీ కంపెనీలు ప్రధానంగా దేశాయి బీడీ కంపెనీ కార్మికుల నుండి వసూలు చేస్తున్న బలవంతపు వసూళ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న దేశ బీడీ యాజమాన్యం కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని మహిళలను బెదిరింపులకు పాల్పడుతున్న దేశ బీడీ కంపెనీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శివాజీ బీడీ కంపెనీ కార్మికులకు ప్యాకర్లకు 26 రోజులు కనీసం పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాజు, శ్రీనివాస్, నందగిరిరాజు, భాగ్య, గుర్రాల రాజు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళా శక్తి ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళా శక్తి క్యాంటీన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరుడు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అందులో భాగంగా మహిళలు ఎందులోనైతే ప్రావీణ్యం ఉంటారో వారికి అందుకోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సాదుపాయం కల్పిస్తుందని దీనినీ ఉపయోగించుకొని మహిళలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలు, సీవోలు కుమ్మక్కు

- డ్వాక్రా మహిళలకు తీరని సమస్య : ఐద్వా



వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు, మహిళా సంఘాల సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో ఆర్పీలు, సీఓల కుమ్మక్కుతో డ్వాక్రా మహిళలకు తీరని సమస్యగా మారిందని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మండిపడ్డారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హమాల్‌వాడీ బాలాజీ శ్రీనిధి డ్వాక్రా గ్రూప్ సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఓబీ మెంబర్స్ అధ్యక్షురాలు ఎం.జమున క్యాషియర్ పి.పద్మ ఆర్పి మాధవి, కార్యదర్శి పద్మ, వీరు డబ్బులు తీసుకుని కట్టట్లేదని, ఇప్పుడు ఉన్న పీడీకి తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు. నవచైతన్య సంఘం, రమా మహిళా సంఘం, శ్రీ సాయి చైతన్య సంఘం, శ్రీ నవ్య ఇలా 13 సంఘాల సభ్యుల నుంచి శ్రీనిధి ఇప్పుడు ఉన్న సిఓ లావణ్య, ప్రస్తుతం ఉన్న సిఓ సవిత, మధుప్రియ, ఆర్పి కె.స్వర్ణలత, ఆర్పి కవిత, ఆర్పి సరిత, ఆర్పి జ్యోతి, ఆర్పి స్వర్ణలత, వీరు శ్రీనిధి 13 గ్రూపుల నుంచి వసూళ్లు చేస్తూన్నారు. సభ్యులకు ఓచర్లు ఇవ్వకుండా బ్యాంకులో కట్టకపోవడం వల్ల 23 డ్వాక్రా గ్రూపుల మహిళలు డ్వాక్రా గ్రూప్‌లోన్స్ రాక పొదుపు డబ్బులు కూడా రానివ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. వీరిపై సంబంధిత శాఖ పీడీ ప్రత్యేకమైన దృష్టి పెట్టి వారికి లోన్లు, పొదుపు డబ్బులు వచ్చే విధంగా చూడాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు శ్రీ సాయి గంగా, శ్రీ నవచైతన్య, తిరుమల, కరుణామయ, గణేష్, తదితర సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కాలభైరవ స్వామి వేడుకలు

నవతెలంగాణ-రామారెడ్డి



మండలం లోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు శనివారం కన్నుల విందుగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా నాలుగవ రోజు స్వామివారికి సంతత ధారాభిషేకం, ధ్వజారోహణము, మహా పూజ, సింధూర పూజ, డోలారోహణము (తొట్లే జన్మదినం) అన్నదానము, బండ్ల ఊరేగింపు, భద్రకాళి పూజ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒగ్గు కథ కళాకారులచే ఒగ్గు కథ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ప్రభు, అర్చకులు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ శర్మ, సిబ్బంది సిహెచ్ లక్ష్మణ్, నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్

నవతెలంగాణ-కామారెడ్డి

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రజనీకాంత్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని అడిగితే తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని, విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. సుమారు 8200 కోట్లకు పైగా మూడు సంవత్సరాల విడుదల చేయకపోవడంతో వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు తమ సొంతంగా కళాశాల బంద్ ప్రకటించుకు న్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య తీవ్రత అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం అరుణ్, ఎస్ అజయ్ నాయకులు మణికంఠ, రాహుల్, నితిన్, సాయి కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్

పురుగుల బియ్యం వస్తే ఏజెన్సీ రద్దు

- తహసీల్దార్ సమాచారం ఇవ్వండి
- కస్తూర్బా, మోడల్ హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ


కస్తూర్బాలో వండిన అన్నం పరిశీలిస్తున్న కలెక్టర్..

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కస్తూరిబా పాఠశాల కు పురుగుల బియ్యం వస్తే మండల స్థాయి తహసిల్దార్ ఎంపీడీవో అధికారులకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం అన్నారు. మండలంలోని కస్తూరిబా హాస్టల్ ను మోడల్ హాస్టల్లో బియ్యాన్ని వండిన అన్నాన్ని కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించారు. కోడిగుడ్లను నీళ్ల ద్వారా ఏ విధంగా తనిఖీ చేసుకోవాలో చేసి చూపించారు. హాస్టళ్లకు ఏజెన్సీల ద్వారా బియ్యం వచ్చినప్పుడు బియ్యం లో పురుగులు ఉన్నట్లు గమనిస్తే వెంటనే మండల స్థాయి తహసిల్దార్ ఎంపీడీవోకు సమాచారం అందిస్తే ఏజెన్సీని రద్దు చేస్తామని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడారు మీకు అనారోగ్యాలు వస్తే ఎవరిని సంప్రదిస్తానని తెలుసుకోగా ఏఎన్ఎం ద్వారా ప్రాథమిక సమస్య తెలియజేస్తూ టాబ్లెట్స్ వాడు తామని తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తాసిల్దార్ కు ఎంపీడీవోకు తెలియ జేయాలని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా మోడల్ హాస్టల్ లో తహసిల్దార్ నెంబర్ ఉంది గాని మోడల్ హాస్టల్ ఆఫీసర్ నంబర్ లేదని కలెక్టర్ గారు అన్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, తాసిల్దార్ కిరణ్ మై, ఎంపీడీవో సతీష్, ఎంపీఓ యూసుఫ్ ఖాన్, కస్తూరిబా ప్రిన్సిపాల్ స్వప్న, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధారాణి, తదితరులు ఉన్నారు.

మాదాపూర్ పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ ఇండ్లు

నిజామాబాద్ జిల్లాలో జక్రాన్‌పల్లి మండలం మాదాపూర్ గ్రామం ఇందిరమ్మ ఇండ్లకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఇటీవల మాదాపూర్ గ్రామస్తులు ప్రజా పాలనలో మాకు కాలి స్థలాలు ఉన్నాయి ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోవడంతో మాదాపూర్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో శనివారం జిల్లా కలెక్టర్ మాదాపూర్ గ్రామాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు గ్రామాలు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా మండలంలోని మాదాపూర్ గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో మాదాపూర్ గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకుని , బి ఎల్ వో శ్వేతా ను ఇప్పటివరకు ఇన్ని దరఖాస్తులు వచ్చినవే అని నేడు ఎన్ని దరఖాస్తులు వచ్చినాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ తహసీల్దార్ కిరణ్ మై, ఎంపీడీవో సతీష్ కుమార్ ఉన్నారు.


మాదాపూర్‌లో ఇండ్ల నిర్మాణాల స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

గెలిపించిన నాయకులను జంతువులతో పోల్చడం తగునా.?

- తిరగనీయబోమని చెప్పిన నాయకులనే వెంటేసుకొని తిరుగడం సరికాదు
- ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-బిచ్కుంద

అసెంబ్లీ ఎన్నికలలో జుక్కల్ నియోజకవర్గంలో తోట లక్ష్మీకాంతరావును తిరగనీయబోమని, ఫ్లెక్సీలు సైతం చింపేసిన నాయకులను ఇప్పుడు ఎమ్మెల్యే తన వెంటేసుకొని తిరుగుతున్నారని మాజీ జెడ్పిటిసి కమల్‌కిషోర్ అన్నారు. మిమ్మల్ని వెంటేసుకొని ప్రచారాలు చేసి గెలిపించిన నాయకులను మర్చిపోయి ఇప్పుడు జంతువులుగా పోల్చి అసభ్య పదజాలం వాడడం సమంజసం కాదని మాజీ ఎంపీటీసీలు సురేష్ మొదలయ్య అన్నారు. శనివారం బిచ్కుంద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్ చిన్న వ్యాపారాల వద్ద డబ్బులు వసూలు చేశారని ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఎన్నికల్లో మీ వెంట ఉండి చిన్నచిన్న వ్యాపారస్తుల దగ్గరకు తీసుకెళ్లి ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిపించామని, ఆ విషయాన్ని ఇప్పుడుమర్చిపోవద్దని గుర్తు చేశారు. 1972లో మక్కల కరువు ఏర్పడినప్పుడు బిచ్కుంద, చుట్టుపక్కల పల్లెటూర్ల లోని పేద ప్రజలకు భోజనం పెట్టి ఆదుకున్న ఘనత కమల్ కిషోర్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నించవద్దని ఏ సమయంలో ఎలాంటి తీర్పులు ఇవ్వాలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తెలుసని అన్నారు. వారి వెంట విమల కిషోర్, పాషా సెట్, పోతుల అశోక్, పుల్లేస్ వెంకటేష్, పప్పు సెట్, వీరేందర్, గంపల గంగాధర్, జఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


ఆధార్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఆవరణలో గల ఆధార్ కేంద్రాన్ని శనివారం నాడు ఆర్డీవో మన్నే ప్రభాకర్ తనిఖీ చేశారు. నూతనంగా నమోదు చేసుకుని వారి వివరాలు గాని, మార్పులు చేర్పులు చేసుకునే వారి వివరాలు గానీ తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆపరేటర్లకు తెలిపారు.ఆధార్ కేంద్రానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని 243,245, 250 పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు జాబితా నమోదు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ విస్తరణ అధికారికి సన్మానం


విస్తరణ అధికారిని సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-వర్ని(చందూర్)

ఉమ్మడి మండలాల వ్యవసాయ విస్తరణ అధికారిగా నూతనంగా విధులను చేపట్టిన ఏవో రాజశేఖర్‌ను చందూర్ సోసైటీ చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్ శనివారం చందూర్ సోసైటీ కార్యాలయంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఏవో అధికారి రైతులకు దగ్గరగా ఉంటూ వారి సేవలు అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో రైతులు సుదర్శన్ రెడ్డి, ప్యాక్స్ సీఈఓ భూమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు : ఏవో



నవతెలంగాణ-మోర్తాడ్

వానాకాలంలో వరి పంట సాగు చేసిన రైతులు కోతలు పూర్తయ్యాక వరి కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సాంద్రత తగ్గుతుందని అన్నారు. కొయ్యలను కాల్చడం ద్వారా సూక్ష్మజీవులు తోపాటు పోషకాలు ఆవిరైపోవడం మట్టి తేమకు పట్టుకొని ఉండే గుణం తగ్గడం వంటి నష్టాలు తగ్గుతాయన్నారు. దీనివల్ల యాసంగి సాగు కష్టమవుతుందని అన్నారు. కొయ్యలను తొలగించడానికి ఎస్ఎస్‌పి లాంటి ఎరువులను వాడి పొలంలో కుళ్ళిపోయేలా చేయాలని అన్నారు. రైతులకు ఏదైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి పలు సూచనలు పొందాలని వ్యవసాయ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

సంతాన సౌఫల్య శిబిరానికి అనూహ్య స్పందన


దంపతులతో మాట్లాడుతున్న డా. అదుముల్లా శృతి సిందూనూరి

నవతెలంగాణ-బాల్కొండ

మండలం కేంద్రంలోని నరేందర్ మెడికల్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతాన సౌఫల్య ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని సంతాన సాఫల్య వైద్యనిపుణులు డా.అదుముల్లా శృతి సింధునూరి తెలిపారు. సంతాన సౌఫల్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందని, సంతాన సమస్యలపై వచ్చిన దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు డా.సరిత తెలిపారు. ఉచిత శిబిరాన్ని నిర్వహించిన మెడికల్ నరేందర్ కు, శిబిరంలో పాల్గొన్న వారందరికీ ప్రముఖ గైనకాలజిస్ట్ డా.అదుముల్లా శృతి సింధునూరి, డా.సరిత కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో డా.మిథున్, రాము, యామిని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చిత్ర లేఖనం పోటీలకు సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న సత్యశోధక్ పాఠశాల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సిరికొండ

భారత ఇందన వనరుల మంత్రిత్వశాఖ మరియు ఇంధన సంరక్షణ కమిటీ సంయుక్త సహకారంతో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెట్ ఆధ్వర్యంలో ఈ నెల 25న హైదారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఫరీన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు గతనెలలో పాఠశాల స్థాయిలో 'శక్తి వనరుల పొదుపు అవశ్యకత' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్తిని ఫరీన్ (9వ తరగతి) రాష్ట్ర స్థాయి గ్రూప్-బి విభాగానికి ఎంపికైనందున శుక్రవారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థినికి ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, సతీష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరికరాల చోరీ


ట్రాన్స్‌ఫార్మర్‌ను పశీలిస్తున్న ఎస్సై

నవతెలంగాణ-మోర్తాడ్

జాతీయ రహదారి 63 బద్దం వాడ సమీపంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ పొలంలోగల విద్యుత్ ట్రాన్స్‌ఫార్లర్లు తొలగించి అందులో పరికరాలను చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై విక్రం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మోర్తాడ్ కమ్మర్ పెల్లి రహదారి పక్కన గల పంట పొలాలలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

సీఎం, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

విద్యా వైద్యం తెలిసినవారు ఎమ్మెల్యే అయితే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన వినోద్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విద్య వైద్యం తెలిసిన వారని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసి, రైతులకు ఖాతాలో బోనస్ 500 వేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని అంబం(వై) గ్రామంలో కంటి వైద్య, డయాబెటిస్ క్యాంపు శనివారం నిర్వహించారు. సుమారు 98 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 22 మందికి మోతె బిందు ఉన్నట్లు వైద్యులు సతీష్ నిర్ధారించారు. వీరికి బోధన్ లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తారని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. 62 మందికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించగా 20 మందికి చక్కెర వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. వారికి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మనోజ్ కుమార్, ప్రతినిధులు కదం ప్రకాష్ రావు, మెర్సి, ప్రవీణ్ తదితరులు స్థానిక గ్రామస్తులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుంది

- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం
- ధాన్యానికి బోనస్ విడుదల పట్ల నాయకుల హర్షం

నవతెలంగాణ-విలేకరులబృందం

మోపాల్ : మండల కేంద్రంలో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రభుత్వం కర్షక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, రైతుని రాజును చేయడం కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. త్వరలో మిగతా రైతులందరికీ కూడా రుణమాఫీ చేసి తీరుతామని, గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందని అన్నారు. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం హామీల నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ రూరల్ నియోజకవర్గానికి మంజూరు అయిందని తెలిపారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులందరూ హార్టికల్చర్ సైడు వెళ్లాలని కూరగాయల పెంపకం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 50శాతం సబ్సిడీ కూడా అందజేస్తుందని అన్నారు. సదవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని పంట మార్పిడి విధానం అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ మోపాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి సొసైటీ


బోధన్: సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


డిచ్‌పల్లి లో..

చైర్మన్లు మోహన్ రెడ్డి, గంగారెడ్డి, గుడి ప్రవీణ్ రెడ్డి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

బోధన్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ధాన్యానికి బోనస్ డబ్బులు విడుదల చేయడంతో శనివారం సాలురా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్నా రవి, సాలురా గ్రామ అధ్యక్షులు అల్లే జనార్దన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లే రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు, ఖాజాపూర్ అశోక్, కేజీగంగారాం, సాలురా క్యాంపు శీను, జాడి దేవదానం, కుమ్మన్‌పల్లి శీనన్న, మూర్గే శంకర్, విట్టల్, చంద్రశేఖర్, మైదాపు నాగరాజు, బుద్దెలక్ష్మణ్, జోజయ్య, ప్రకాష్ రావు, గౌస్, ఖాజాపూర్ అనిల్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని, దానిలో భాగంగానే రైతులకు 500 బోనస్ ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారని, మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తని మెంట్రాజ్ పల్లి సహకార సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. మెంట్రాజ్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 500 రూపాయల బోనస్‌తోపాటు కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే ఖాతాలో డబ్బులను జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ భోదునపు నవీన్, డిసిసి డెలిగేట్ ధర్మ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయన్న, మాజీ ఎంపిటిసి సుధీర్, సొసైటీ డైరెక్టర్లు పవన్, హరిలాల్, మదన్లాల్, రాజారెడ్డి, నాయకులు వినోద్, రాజారామ్, బైరి సాయిలు, శంకర్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: రైతుల ఖాతాలోకి ధాన్యం పంటకు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ జమ కావడంతో మండల పరిధిలో రైతులు, నాయకులు శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతులు, నాయకులు ఒకరినొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసి డైరెక్టర్ వెంటేశ్వర రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రుణమాఫీ, బోనస్ అందించిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రకాష్, సహకార సంఘం చైర్మన్ బురోల్ల అశోక్, మాజీ సర్పంచ్ రాజేందర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-విలేకరులబృందం

భీంగల్ రూరల్ : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం చెక్కులను మండలంలోని జాగిర్యాల గ్రామంలో పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మంగారపు సాయి వరుణ్, పర్స పుట్టయ్య, మద్నూర్ అనూషకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్కాల్: మండలంలోని వేంపల్లి గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు టి.రాజన్న, అంజయ్య, లక్ష్మణ్ యాదవ్ విజ్ఞేష్ గౌడ్, హన్మాండ్లు, తదితరులు


భీంగల్ రూరల్ : చెక్కులు అందజేస్తున్న నాయకులు


ముప్కాల్‌లో..

పాల్గొన్నారు..

బాల్కొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పిల్లెండ్ల అలేఖ్య 40వేలు, సల్ల గంగు 40వేలు, గాండ్ల ప్రశాంత్ 24వేలు, బండారి రాధ 19వేలు, జక్క గంగా నర్సు 17వేలు, మధుసూదన్‌కు రూ. 44వేల చెక్కులను నాయకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి ప్రత్యేక చొరవతో చెక్కులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్,యూనుస్,విక్కీ,ఉషాన్న, సతీష్, రాజేశ్వర్, అన్వర్, ఇలియాస్, వినీష్, పురుషోత్తం, షేక్.వహబ్, సాయన్న, అశోక్, మజారోద్దీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి ప్రోగ్రాం



- కామారెడ్డి డీఆర్‌డీఏ పీడీ సురేందర్

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి ప్రోగ్రామ్ ప్రవేశపెట్టిందని కామారెడ్డి డి ఆర్ డి ఏ, పి డి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 14,732 మహిళా సంఘాలు ఉన్నాయని, అందులో 1,75,000 మంది మహిళలు ఉన్నారన్నారు. వీరందరినీ కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా 14 అంశాలను ప్రభుత్వం గుర్తించి అందులో వారికి


ప్రారంభమైన మహిళా శక్తి క్యాంటీన్

పెట్టుబడులను అందిస్తుందన్నారు. అందులో కుట్టు మి షన్, పాడి గేదలు, కోళ్ల ఫారాలు, క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, చేపల విక్రయ కేంద్రాలు తదితర వాటి నిర్వహణ కోసం ముందుగా ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చి న డబ్బులు నెలవారీగా చెల్లించవలసి ఉంటు ందని, ఈ పెట్టుబడిలో కొద్దిగా మహిళలు, మహిళా సంఘాలు పెట్టుబడి పెట్టుకుంటే నెల నెలా చెల్లిం చే కిస్తీలు సులువుతోందన్నారు. ఇప్పటి‌కె కామారె డ్డి జిల్లా కేంద్రంలో పాటు సదాశివన గర్, దోమకొ ండ మండలంలోని ముత్యంపేట్ తదితర గ్రామా లలో క్యాంటీన్లను మహిళా సంఘా ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఇప్పటి వరకే మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల పిలల కు స్కూలు యూనిఫారాలను కుట్టించడం జరిగిందన్నారు.

యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-ఎడపల్లి

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ ధన్వల్ కోరారు. మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం పక్కన గల భవిత భవనంలో ఉన్న పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓగా విధుల్లో ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. అంతకు ముందుగా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఇప్పటివరకు ఎంతమంది ఓటర్ నమోదు అయ్యారని బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫామ్ ఏడు, ఫామ్ ఎనిమిదిలో చేర్పులు మార్పులు, చనిపోయిన వ్యక్తుల పేర్లు తొలగింపు, ఇతర గ్రామాల్లో నివాసముంటున్న వారి ని గుర్తించాలన్నారు. ఒకే వ్యక్తికి ఒకే చోట ఓటు హక్కు ఉండే విధంగా బిఎల్వోలు సమగ్ర ఓటర్ వివరాలను పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులకు నివేదికలను అందజేయాలని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం నూతన ఓటరుగా నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. గ్రామాల్లోని 18 సంవత్సరాల నుండి యువకుల ఓటు హక్కు కోసం ఓటరుగా నమోదు చేయించుకోవడానికి ముందస్తుగా గ్రామాలలో చాటింపు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట బిఎల్వోలు శారద (దుబ్బ తండా), ఏకే తులసి, గంగామణి(ఎడపల్లి), తదితరులు ఉన్నారు.

పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలి

- మండల విద్యాధికారి ఆంధ్రయ్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మాట్లాడుతున్న మండల విద్యాధికారి

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రయ్య మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యమైన, పోషక విలువలతో అందించాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.,డిసెంబర్ 4వ తేది జరిగే న్యాస్ పరీక్షకు 3,6,9వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.,అందరు ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు వినూత్న పద్ధతులలో మంచి విద్యను అందించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకునే విధంగా తగిన విద్య బోధన జరగాలన్నారు. పదవ తరగతి విద్యార్థులను పకడ్బందీగా పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

పీజీ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్స్ పరీక్షల ఫీ తేదీ ప్రకటన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ పరీక్షల ఫీజు తేదీలను శనివారం ప్రకటించారు. ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్‌ల (ఏపీఈ, ఐపిసిహెచ్) ఐదవ, ఏడవ, తొమ్మిదవ- సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు (థియరీ, ప్రాక్టికల్) ఐఎం బిఏ, ఎల్ఎల్‌బి, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు (థియరీ మరియు ప్రాక్టికల్) డిసెంబర్ 2024 లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షల ఫీజు అపరాధ రుసుం లేకుండా 28-11-2024 వరకు 100 రూపాయల అపరాధ రుసుంతో తేదీ 02-12-2024 చెల్లించాలని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ (ఏపీ ఈ) అన్ని సబ్జెక్టులకు రూ.500. ఐఎంబిఏ ఐదవ సెమిస్టర్ అన్ని సబ్జెక్టులకు రూ. 800. ఎల్ఎల్‌బి ఐదవ సెమిస్టర్, ఐదు సంవత్సరాల(ఐపిసిహెచ్) ఇంటిగ్రేటెడ్ కోర్స్ అన్ని సబ్జెక్టులకు 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్‌సైట్లో పొందుపరిచారని కంట్రోలర్ పేర్కొన్నారు.


కమిటేషన్ కోతలను నిలిపివేయాలి


వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ-పెన్షనర్ల పెన్షన్‌లో 11 సంవత్సరాలు మూడు నెలలు దాటిన వారికి కమిటేషన్ పేరున కోతలు విధించడాన్ని రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారి దశరథ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్ట విరుద్ధంగా పెన్షనర్ల వద్ద నుండి ప్రభుత్వం ఈ కోతలకు పాల్పడిందని, దీనిని వెంటనే నిలుపుదల చేయాలని, పలువురు పెన్షనర్లు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా దీనిపై ఈ నెల 21న తీర్పు వచ్చిందని, ఆ ప్రకారంగా నవంబర్ 24 నుండి కోతలను నిలిపివేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామ్మోహన్ రావు తెలిపారు. ఇప్పటివరకు పెన్షనర్ల వద్ద నుండి అక్రమంగా వసూలు చేసిన డబ్బును తిరిగి ఖాతాలో వేయాలని వారు డిమాండ్ చేశారు. డిటివోను కలసినవారిలో జిల్లా నాయకులు డి.లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాజయ్య, నరేందర్, పుండరీ నీలం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత



నవతెలంగాణ-రెంజల్

మండలం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను అదుపులోకి తీసుకొని రెంజల్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్ శనివారం తెలిపారు. ఇసుక టిప్పర్ కు అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ నిజామాబాద్ వెళ్లవలసిన టిప్పర్ నవీపేట వైపు వెళుతుండడంతో అదుపులోకి తీసుకున్నామని అన్నారు. మరో టిప్పర్ మధ్యలో చెడిపోవడం వల్ల దానిని పట్టుకున్నప్పటికీ, సంబంధిత పత్రాలను పరిశీలించి విడిచిపెట్టామని ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిప్రి వెళ్లే దారిలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనదారులు ఢీకొనగా ఒకరు మృతి చెందినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ శనివారం తెలిపారు. బైకు, స్కూటీ ద్విచక్ర వాహనదారులు ఢీకొనగా స్కూటీపై ఉన్న రాచూరి రాకేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీనియర్ నాయకునికి ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఖదీర్‌ను శనివారం రాత్రి జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ పరామర్శిం చారు. పిత్తాశయంలో ఏర్పడిన రాళ్లను ఆపరేషన్ ద్వారా తొలగించగా.. విషయం తెలుసుకున్న ఎంపీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ జొన్నల రాజు, దిశ కమిటీ సభ్యులు రాజు, దేశముక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఫీ యుద్దీన్, మాజీ ఎంపీపీ నయీం, మండల కాంగ్రెస్ నాయకులు హర్షద్ ఫాషా, మాజీ ఎంపిటిసి ఏదుల్ డాక్టర్ విట్టల్ గొల్ల కాశీరాం ఇమామ్ దురిశెట్టి అశోక్ కౌడా రవి దశరథ్, శ్రీనివాస్, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకుల తదితరులన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
ఆదివారం | నవంబర్ 24, 2024 | www.navatelangana.com

విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా చూడాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-దోమకొండ
దోమకొండ మండలంలోని సీతారాంపల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన విద్యార్థినిల నిరసన కార్యక్రమంపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు బదిలీ పై వచ్చిన సిబ్బంది విద్యార్థినిలతో స్నేహబావంతో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన అందించాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎతఀవో విజయ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, నాయకులు ఉన్నారు.

అభివృద్ధికి అడ్డుపడుతున్న ఎమ్మెల్యే

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగోడలా కామారెడ్డి ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మారుతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు విమర్శించారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వసతులు ఉన్న కామారెడ్డి నియోజకవర్గానికి రావలసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జుక్కల్‌కు తరలి వెళ్ళిపోయిందనీ, రాష్ట్రంలో 13 నర్సింగ్ కాలేజీలు రాగా కామారెడ్డికి స్థానిక ఎమ్మెల్యే వైఖరి వల్ల రాలేదన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి కామారెడ్డి అభివృద్ధికి నిధులు తీసుకువస్తే దానిపై కూడా విజిలెన్స్ వారికి ఫిర్యాదులు చేసి తెచ్చిన అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్నాడన్నారు. నిజామాబాద్, ఆర్మూర్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నారన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించినా అని మోనార్కిజం, సైకో శాడిస్ట్ చేష్టల వల్ల కామారెడ్డి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు కూడా విసిగి వేసారి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నట్టు తెలిపారు. దీంతో కొత్తగా ఎవరైన అధికారులు కామారెడ్డి నియోజకవర్గంలో పనిచేయడానికి రావడానికి కూడా జంకుతున్నారన్నారు. టీవీ ఇంటర్వ్యూలలో మైకులు పట్టుకుని అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం అని ఉపన్యాసం దంచే డిగ్రీ కాలేజీ భూములలో అవినీతిచేసి అన్యక్రాంతం చేశావనీ, అరోరా కాలేజీ వారికి అప్పనంగా 26 ఎకరాలు అందించవన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు

దానిపై వారు 17 కోట్ల అప్పు చేశారనీ, వాళ్ల దోచింది ఎంత ? నీకు ఇచ్చింది ఎంత ? నీకు దమ్ముంటే కాలేజీ భూముల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా, నిన్ను గెలిపించిన కామారెడ్డి ప్రజలు ఈరోజు బాధపడుతు న్నారనీ, రేవంత్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కామారెడ్డి అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుండే అని వాపోతున్నారనీ నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారన్నారు.

నీ సొంత నిధులు 150 కోట్లతో అభివృద్ధి చేస్తానని అబద్ధపు ప్రచారాలు చేసి గెలిచి కామారెడ్డి ప్రజలను నట్టేట ముంచినవ్ అని,

గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి 300 చెక్కులు మంజూరు చేయిస్తే ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు నేనే పంచుతా అని సీఎం ఆఫీసులో ధర్నాకు కూర్చున్నావు అన్నారు. మా నాయకుడు పెద్దమనసు చేసుకొని చెక్కులు ఎవరు పంచితే ఏమి? నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని అన్నారు. కామారెడ్డి ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంపీ ఎన్నికల్లో బిజెపికి ఆధిక్యం ఇచ్చారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యాసంస్థలు, సాగునీరు, తాగునీరు, ఇండస్ట్రీలు, ప్రాజెక్టులు కామారెడ్డికి రావాలంటే ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితులు మన ప్రియతమ నాయకుడు షబ్బీర్ అలీ ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. కామారెడ్డి మేధావులారా, విద్యార్థులారా, నాయకులారా ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించండి ఈరోజు ప్రోటోకాల్ కావాలా అభివృద్ధి కావాలా అని సందర్భంగా ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్ర కాంత్ రెడ్డి, పండ్లరాజు, భీమ్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, గాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోనె శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, గూడెం శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, నాసిలాల్ నాయక్, గుడుగుల శ్రీనివాస్, సుతారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్యాచ్ వర్క పనులు

- నవతెలంగాణ కథనంతో మరమ్మతు పనులు


మరమ్మతులు చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-తాడ్వాయి
నాసిరకంగా ప్యాచ్ వర్క్ పనులు పేరిట ఈనెల 18వ తేదీన నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. తాడ్వాయి పోలీస్ స్టేషన్ ముందు నుండి నాణ్యతతో కూడిన ప్యాచ్ వర్క్ పనులు శనివారం చేపట్టారు. కామారెడ్డి-ఎల్లారెడ్డి మీదుగా రాకపోకలు సాగించే వారికి మరమ్మతు పనుల వల్ల ప్రయాణం సాఫీగా సాగే అవకాశం ఉంటుంది.

బాధితునికి ఫోన్ అందజేత

నవతెలంగాణ-మాచారెడ్డి
మాచారెడ్డి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై అనిల్ బాధితునికి ఫోన్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలం లోని బండరమేశ్వరంపల్లి గ్రామానికి చెందిన అంబాలా రమేష్ గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ పోయిందని పిర్యాదు చేయడం తో సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్ రికవరీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రారంభమైన డాటా ఎంట్రీ

నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట్ మండల కేంద్రంలోని జీవదాన్ పాఠశాలలో శనివారం సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రారంభమైంది. ఎంపీడీవో నరేష్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. గత 20 రోజులుగా 41 గ్రామపంచాయతీ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. ఇప్పటివరకు 14 వేల 450 కుటుంబాలకు సంబంధించినటువంటి సర్వే పత్రాలు వచ్చినట్టు తెలిపారు. సమగ్ర కుటుంబ కులగణన సర్వే డాటా ఎంట్రీ కోసం 54 లాగిన్లను తీసుకోనున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ మలహరి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆపరేటర్లు ఉన్నారు.

బిసి సంక్షేమ సంఘం గోడప్రతుల ఆవిష్కరణ

నవతెలంగాణ-పిట్లం
జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కార్యదర్శి సంతోష్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఈనెల 25న హైదరాబాద్ రవీంద్ర భారతిలో బీసీల సమరభేరి నిర్వహించనున్నట్టు తెలిపారు. సభ విజయవంతం చేసేందుకు బిసి బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఆకుల లక్ష్మణ్ యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ చాకలి అశోక్ రాజ్ , గూడ నరసింహులు , ఎర్ర రమేష్ , బన్నీ సాయిలు , మేకల విట్టల్ , గుల గోపి , రఘువరన్ పాల్గొన్నారు.

కార్యకర్తలతో సమావేశం

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. మద్నూర్ మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు గ్రామ సమస్యల పై చర్చించారు. అంగన్‌వాడీ భవనాలు, సబ్ స్టేషన్, విద్యుత్ స్తంభాలు, నీటి సౌకర్యం, రోడ్లు, కాంపౌండ్ వాల్స్ , పాఠశాల భవనాలు , డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని అన్నారు.

నాయకుల సంబరాలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మహారాష్ట్రలో కూటమి సభ్యులు గెలవడంతో బీజేపీ నాయకులు శనివారం సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు హనుమాన్లు, దేవి సింగ్, కిషన్, నందు, పాల్గొన్నారు.

25న విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలో ఈనెల 25న చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ జరుగుతుందని ఆర్య క్షత్రియ సంఘం గ్రామ అధ్యక్షులు తానయ్యల లక్ష్మణరావు తెలిపారు. ఈ ఆవిష్కరణకు మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల ఆర్య క్షత్రియ సంఘాల సభ్యులు నాయకులు హాజరు కావాలని కోరారు.

శ్రీ లింగ రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల శ్రీ లింగ రామేశ్వర ఆలయంలో శనివారం రోజు మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఆలయ ధర్మకర్త కొమ్మ దత్తు ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు పట్ల హర్షం


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం
జుక్కల్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరికి స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషి చేశారన, స్కూల్ మంజూరు పట్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ మారెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారమిక్కడ మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజలు విద్య , సామాజికంగా వెనుకబడి ఉన్నారని గ్రహించిన ఆయన నియోజకవర్గను ఎడ్యుకేషనల్ హబ్ గా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు జుక్కల్ నియోజకవర్గంను ఎడ్యుకేషనల్ హబ్‌గా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగానే ఇటీవల బిచ్కుందలో ఐటిఐ కళాశాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్‌గా తీర్చిదిద్దారని అన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామ్ రెడ్డి , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్వే డాటా ఎంట్రీ పరిశీలన


డాటా ఎంట్రీ చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని శనివారం ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి పరిశీలించారు. తప్పులు లేకుండా ప్రజలు అందించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు ఉన్నారు.

వరిగడ్డిని ఆలయ కోడెల దూడలకు అందించాలి

నవతెలంగాణ-భిక్కనూర్
రైతులు వరిగడ్డిని మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా అందించాలని ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి రైతులను కోరారు. శనివారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి ఆలయంలో ఉన్న కోడెలకు గడ్డిని వితరణగా చేశారు.ఈ సందర్భంగా గడ్డి విరాళ దాతను ఆలయ కమిటీ తరవున శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

సివిల్ కానిస్టేబుల్‌కు సన్మానం


అశ్వినిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని వజ్జ పల్లి గ్రామానికి చెందిన అశ్వినిని గ్రామ ప్రజలు శనివారం సన్మానించారు. సివిల్ కానిస్టేబుల్‌లో ఎంపికై శిక్షణ ముగించుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు ఆమెను శాలువతో సన్మానించారు. గ్రామానికి ఎంతో గర్వ కారణమని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని యువతి యువకులు ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నన్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామారావు, తూర్పు రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ న్యాయ చైతన్య సదస్సు

నవతెలంగాణ- భిక్కనూరు
మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు, సమాచార హక్కు చట్టం 2005 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం ముఖ్యఅతిథిగా మాజీ ద్వితీయ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి సలీం పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు వివిధ చట్టాల పైన విద్యా హక్కు చట్టం సహ చట్టం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కోర్టు న్యాయవాదులు పి సతీష్ కుమార్, శ్రీనివాస్ రావు, ఆర్టిఐ భిక్కనూరు మండల అధ్యక్షులు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జయదేవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కులగణన అడ్డుకుంటే
దేశ,రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నట్టే

నవతెలంగాణ-కామారెడ్డి
కులగణను అడ్డుకుంటే దేశ, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నట్లేనని, కుల గణనను అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు చేయాలని కామారెడ్డి బీసీ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బీసీ సంఘాల కుల నాయకులు విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1931 సంవత్సరంలో బ్రిటిష్ యహంలో కుల గణన నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వలు కుల గణన నిర్వహించ కుండా పెరిగిన జనాభా దామాషా ప్రకారంగా బీసీల లెక్క పెట్టడం జరుగుతుందనీ, జనాభా లో 50 శాతం పైగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుసుకుంటేనే దేశ, రాష్ట్ర అభివృద్ధి లో పాలుపంచుకుంటేనే మెజార్టీ ప్రజలతో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సామాజిక, విద్య రాజకీయ, ఆర్థిక, కుల ఆధారిత జనాభా గణనను బిసి సంఘాలుగా స్వాగతిస్తున్నము అన్నారు. ఇప్పటికైనా జనాభా లెక్కలు తీయడం వలన ప్రస్తుత బిసిల పరిస్థితి తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ రోజు వరకు కుల గణనలో పాల్గొన్న బీసీ లకు ధన్యవాదాలు తెలిపారు. మిగితా కుల గణన నమోదు చేసుకోలేని వారు వెంటనే నమోదు చేసుకోవాలని, మన స్థితి గతులు తెలుసుకొని 56 కాలం కులంను కచ్చితంగా నమోదు చేసుకొనివాలని తెలియజేశారు. రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు కుల గణనుపై దుష్ప్రచారం చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. వారు కులగనను అడ్డుకుంటే దేశ అభివృద్ధిని అడ్డుకున్నట్టే అని హెచ్చరించారు. కుల గణనను అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఖ్యాతం సిద్ధ రాములు, కుర్మా సంఘం జిల్లా ప్రతినిధి వియం విఠల్, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి చేపూరి వెంకటస్వామి, ఎంబీసీ మొండి వారి సంఘం జిల్లా అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్, మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు అంగునూరి శీను, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపెద్ది వెంకట్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి రాజు, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు జరిగల్లా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ కుల సంఘాల నాయకులు

మున్సిపల్ కార్మికులకు
పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-కామారెడ్డి
మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు గా వేతనాలు అందడం లేదని వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వివిల్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికుల సమస్యల పైన సమావేశం నిర్వహించి మున్సిపల్ కార్మిక నాయకులు వారి సమస్యలపై మాట్లాడారు. మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు ఇంటి అద్దె కట్టలేక పెరిగిన ధరలకు అనుగుణంగా సర్కులకు తెచ్చుకోలేక, స్కూల్ పిల్లల ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు. కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని, 60వ జీవోను అమలు చేయాలని, మున్సిపల్ లో డాటా ఎంట్రీ చేస్తున్న వారికి కనీస వేతనం 18000 ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్స్ కనీస వేతనం ఇవ్వాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, సిపిఐ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, కామారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, ఎం లక్ష్మణ్, వి రాజ్ రెడ్డి, ఆర్ లక్ష్మణ్, ఎల్ సుదర్శన్, టి రవి, భూపాల్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ సీనియర్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ చేయకుంటే.. మరో యుద్ధానికి సిద్ధమవుతాం


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి కాలయాపన చేస్తున్నాడని, వర్గీకరణ చేయకుంటే మరో యుద్ధానికి సిద్ధమవుతామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంతాని సామెల్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంతి పద్మారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో చేసుకోవచ్చని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందు వర్గీకరణ చేస్తామని, నిండు శాసనసభలో ప్రకటించి ఇప్పటివరకు వర్గీకరణ చేయకపోవడం అత్యంత ఘోరమని, వర్గీకరణ ఆలస్యానికి రేవంత్ రెడ్డి కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు బట్ట వెంకట రాములు,లక్ష్మి, బాలరాజు,లావణ్య, సాయిలు,రాజు, శివానందం,మానెయ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పోతంగల్



మండల కేంద్రంలోని మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన కరపత్రాలు, వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షుడు రాహుల్ సోన్ కాంబ్లే మాట్లాడుతూ.. డిసెంబర్ 1న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు బోధన్ డివిజన్ నాయకుడు దాసరి శ్యామ్, మండల కార్యదర్శి వీరు, మండల ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, యాదవ్ రావ్, మండల సహాయక కార్యదర్శి మస్కలే నాగనాథ్, కొడిచర్ల మాజీ సర్పంచ్ భీమ్‌రావ్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రథమ వార్షికోత్సవం విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ మాజీ కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది సంక్షేమ సంఘము(సి ఆర్ పి ఎఫ్‌బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎస్ఎస్బి, ఐటిబిపీ, అస్సాం రైఫిల్స్.) ప్రథమ వార్షికోత్సవం విజయవంతం చేయాలని చేయడానికి సిఏపిఎఫ్ (సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్) జవాన్లు తరలి రావాలని స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిళ్ల రాజు తెలిపారు. ఈనెల 24న ఆదివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం ముఖ్య సలహాదారులు వేం నరేందర్ పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలో నివసిస్తున్న మాజీ పారా మిలటరీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర సాయుధ విశ్రాంతి పోలీసు బలగాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకై ఉండాలని ఈ అసోసియేషన్ నిర్మించినట్టు తెలిపారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఓ

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హెగ్డోలి, కారేగావ్ ఎంపిపిఎస్ పాఠశాలలను ఎంఈవో శనివారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాన్న భోజనం పరిశీలించారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిగోట్ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులను ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ కాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా భూపతిరెడ్డి గెలుపొందితే వేములవాడకు వస్తానని మొక్కుకున్నామని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ తెలిపారు. శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి వేములవాడ రాజన్న దర్శించుకొని మొక్కు తీర్చుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

తండాలో సమస్యలు పరిష్కరించాలి

- **ఎమ్మెల్యేకు వినతి**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తండాలో సమస్యలు పరిష్కరించాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని గుట్ట కింద తండా కమిటీ సభ్యులు, రైతులతో కలిసి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలోని సమస్యలు, రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, తొందర్లోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చుస్తనని హామీ ఇచ్చారని తెలిపారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ, తండా మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, నాయకులు పరశురాం నాయక్, తీర్మన్ పల్లి మాజీ ఎంపిటిసి చింతల కిషన్, విడిసి అధ్యక్షులు శివరం నాయక్, డైరెక్టర్ బాబురావు, రవి, తండా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- **బిఎల్‌పి**



మాట్లాడుతున్న బిఎల్‌పి నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ శివారు ప్రాంతాల్లో సర్వే నెంబర్168 ప్రభుత్వ స్థలంలో పేదలు సంవత్సరం కాలంగా గుడిసెలు వేసుకొని ఉంటున్నారని, వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్పి) జిల్లా అధ్యక్షురాలు లత అన్నారు. శనివారం బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్పి) నగర కమిటి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మౌనిక, జీజాబాయి, సమంతా, వాణి, ఉషా, పద్మిని, చంద్ర గౌడ్, కిషోర్, రాజేందర్, శ్రీనివాస్, ఇళ్ల స్థలాల పోరాట సభ్యులు, పాల్గొన్నారు.

మహారాష్ట్ర మహాయతిదే

- **అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహారాష్ట్ర మహాయతిదేనని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తాలో మహారాష్ట్ర ఫలితాలపై విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మిఠాయి పంచుకొని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కూమార్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సుద్దపల్లి గ్రామ సీనియర్ బీజేపీ కార్యకర్త నర్సయ్య గత వారం మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని నిజామాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కులచారి దినేష్‌కూమార్ పటేల్ నాయకులతో కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అయన వెంట నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, మండల అధ్యక్షుడు వెంకట రమణ, బిజేవైఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోషం, సుద్దపల్లి గ్రామ కార్యకర్తలు, పాల్గొన్నారు.

26న చలో నిజామాబాద్‌ను జయప్రదం చేయండి

- **ఐఎఫ్‌టీయూ**

నవతెలంగాణ -ఆర్మూర్

నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మిక హక్కుల సాధనకు ఈనెల 26న దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాలని ఎస్కేయం, ట్రేడ్ యూనియన్ సంఘాలు పిలుపుమేరకు చలో నిజామాబాద్ జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. పట్టణంలో ఐఎఫ్‌టీయూ ఆఫీసులో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల బతుకులతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కించారని ఆయన అన్నారు. ఉపాధి భద్రత హామీ గాలికి వదిలి, ప్రభుత్వ రంగ సంస్థలను వేలం వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈనెల 26న జరిగే ప్రదర్శనలో పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, నాయకులు చిట్టక్క, ధనలక్ష్మి ప్రజా సంఘాల నాయకులు ప్రిన్స్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సమగ్ర సర్వే డాటా ఎంట్రీ చేయాలి

- **తహసీల్దార్లు**

నవతెలంగాణ-వర్ని/ మాక్లూర్/ఆర్మూర్

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ను ఎంట్రీ పనులను శనివారం ఎంఎ డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ సాయిలు పరిశీలించారు. తప్పు లకు ఆస్కారం లేకుండా ఎంట్రీ చేయాలనీ ఆపరేట ర్లకు తెలిపారు.మొత్తం 34మంది ఆపరేటర్లతో 694 ఫారాలను ఎంట్రీ చేసినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో మారుతీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్మూర్ : కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా చేపట్టాల నీ ఆలూర్ తాసిల్దార్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్ లైన్ నమోదు ప్రక్రియ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేపట్టాలని, వివరాలను ఆన్ లైన్ నమోదు ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్ చేసే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దష్టికి తీసుకువచ్చి నివత్తి చేసుకోవాలన్నారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి కుటుంబ సర్వే ఆన్ లైన్ ప్రక్రియపై పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నరేందర్, కార్యదర్శులు రాజలింగం, నాజిర్,నవీన్, శ్రీనివాస్, సంతోష్, గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



వర్ని: డాటా ఎంట్రీ చేస్తున్న సిబ్బంది

మాక్లూర్ : మండలంలోని దాస్ నగర్ సమీపంలో గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తీరును మండల ప్రత్యేక అధికారి మూత్తెన్న, ఎంపీఓ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12186 కుటుంబాల సర్వే వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్ల సహాయంతో ఎంట్రీ చేపడుతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలి

- **గ్రామపంచాయతీకి ఫ్రీజర్ వితరణ**

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ అన్నారు. శనివారం మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన ఏనుగు నర్సారెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం ఏనుగు పెద్ద మల్లారెడ్డి పేరు మీద ఫ్రీజర్ బహుకరించారు. ఈ సందర్భంగా వారిని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, ఎంపిడిఓ సతీష్ కుమార్ తహసీల్దార్ కిరణ్మయి, మండల వ్యవసాయ అధికారి దేవిక శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని గ్రామ ప్రజలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గోర్త పద్మ, మాజీ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీ గోర్త రాజేందర్ పంచాయితీ కార్యదర్శి రాజేశ్వర్, మాజీ వీడీసీ చైర్మెన్ రాజారెడ్డి, జైడి రఘుపతిరెడ్డి, కొక్కెర సుధాకర్, నల్ల సాయన్న, లైబ్రరీ గంగారాం, ఎన్ గంగారాం, సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీకి ఫ్రీజర్ అందజేత

సాక్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే



నో బ్యాక్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గాం (పి) గ్రామంలోని సాక్రేడ్ హార్ట్ అకాడమి పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక స్థాయి పిల్లలందరూ కూరగాయలు, సూపర్ మార్కెట్ ప్రదర్శన, ఉన్నత స్థాయి పిల్లలకు క్విజ్, మెమోరి, వ్యాయామం, క్రీడాపోటీలతో అలరించారు. ఈ కార్యక్రమాలు పిల్లలకు ఆనందం కలగడంతోపాటు విజ్ఞానాన్ని పెంచేలా ఉంటాయని ప్రిన్సిపల్ జోసెఫ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- **సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్**

నవతెలంగాణ-సిరికొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ విమర్శించారు. శనివారం మండలంలోని పందిమడుగు, చీమన్ పల్లి, తాటిపల్లి, చిన్నవాల్గొట్, పెద్దవాల్గోట్, పోతునూర్, కొండాపూర్ గ్రామాల్లో వ్యవసాయ కూలీలతో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉపాధి లేక కడుపు చేతపట్టుకొని వలస పోతున్నారు అన్నారు. వ్యవసాయ భూములు కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారుతున్న వారి సంఖ్య పెరిగిపోతుందని అన్నారు. ప్రభుత్వాలు ఇలాగే పట్టించుకోక పోతే వ్యవసాయ కార్మికులు ప్రభుత్వాలను ప్రతిఘటించే స్థితి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా, డివిజన్, మండల నాయకులు దామోదర్, . కిషోర్, రమేష్ సాయిరెడ్డి, లింబాద్రి, కిశోర్, ఆశీష్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు

కొనుగోలు కేంద్రంలోనే సోయా విక్రయించాలి

- **నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్**
- **కొనసాగుతున్న సోయా కొనుగోలు కేంద్రం**



నవతెలంగాణ-రెంజల్

రైతులు తమ పంటను సోయా కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని నీల సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్ అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మండలంలో సోయ కొనుగోళ్లను చేపట్టామని తెలిపారు. ఇప్పటివరకు 4వేల 600 క్వింటాళ్ల సోయను కొనుగోలు చేసి రైతులకు లాభాలు చేకూర్చాలని ఆయన పేర్కొన్నారు. రైతుల వద్ద సిద్ధంగా ఉన్న సోయాను కందకుర్తి సమీపంలో ఉన్న సోయా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అక్షయ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పట్టణంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండల కేంద్రంలోని ఖిల్లా పరిధిలోని ఆదర్శ కళాశాలకు చెందిన సిఈసి మొదటి సంవత్సరం విద్యార్థిని పి.అక్షయ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.దశరథ్ శనివారం తెలిపారు. ఈనెల 23 నుంచి 25 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొంటారని వివరించారు. పోటీలకు ఎంపిక కావడంతో పీడీ సంజీవ్, అధ్యాపకులు అశోక్, మహేష్, రాణి, గంగప్రసాద్, శ్రీనిజా, కూల్దీప్, సురేష్ అధ్యాపకులు అక్షయను అభినందించారు.

జీవన భృతిని వెంటనే ప్రకటించాలి

- **అఖిలభారత ప్రగతి-శీల వ్యవసాయ కార్మిక సంఘం**



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-రెంజల్

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కల్పించకుండా జాప్యం చేస్తుందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం స్పష్టం చేసింది. శనివారం మండలంలోని నీల గ్రామంలో సంఘం నాయకులు కరపత్రాలను విడుదల చేసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ కార్మికులకు వెంటనే జీవన భృతి కింద రూ.12 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పార్వతి రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, మండల అధ్యక్షులు వడ్డెన్న, మండల కార్యదర్శి ఎస్కే నశీర్, ఎల్ గంగాధర్, సిద్ధ పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరి క్లబ్ ఆధ్వర్యంలో యంపిపియస్, జిరాయత్ నగర్ పాఠశాలకు రూ.6వేల విలువ గల సౌండ్ సిస్టమ్ అధ్యక్షులు రజనిష్ కిరాడ్, రూ.4500 విలువ గల ఆట వస్తువుల ను పిఆర్ టియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మీ నారాయణ శనివారం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ రోటరి సేవా సంస్థ ప్రభుత్వ పాఠశాలల సౌకర్యార్థం వితరణ చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంతోషి రాణి, పీఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మీ నారాయణ,కౌన్సిలర్ వన్నెల్ దాస్ రాము, రోటరి మాజీ అధ్యక్షులు గోపి కష్ణ పట్వారి, ప్రవీణ్ పవార్, మాజీ కార్యదర్శి తులసి పట్వారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాలకు సౌండ్ సిట్టం అందజేత

అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్స్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్స్ అందజేసినట్టు టీచర్ లక్ష్మి శనివారం తెలిపారు. సిడిపిఓ భార్గవి, ఏసి డిపిఓ జ్యోతి ఆదేశానుసారం పోషకాహార విలువలపై చిన్నారుల తల్లులకు అవగాహన సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోటార్మూర్‌లోని అంగన్వాడి సెంటర్లో స్కూలుకు వచ్చే పిల్లలకు కౌన్సిలర్ శాల ప్రసాద్ చేతుల మీదుగా స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికలపై నాయకుల సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

బీజేపీ మహారాష్ట్రలో విజయం సాధించిన సంధర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకులు శనివారం హైదరాబాద్‌లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ఎవరు నమ్మలేరని, ఆచరణకు నోచుకోని హామీలను ఇచ్చి కాంగ్రెస్ తెలంగాణలో కర్ణాటకలో పదవులు పొందిందని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. మహారాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

హత్యయత్నం కేసులో రిమాండ్

నవతెలంగాణ- నవీపేట్

హత్యాయత్నం కేసులో నిందితుడు షేక్ గౌస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వినయ్ కుమార్ శనివారం తెలిపారు. ఈనెల 18న అర్ధరాత్రి నవీపేట్‌లో సోహెల్ అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడగా కేసు నమోదు చేసుకుని షేక్ గౌస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై గఫర్, సిబ్బంది వసంత్ ఉన్నారు.

నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న నేరాలు, ప్రమాదాల పట్ల తమని తాము ఎలా రక్షించుకోవాలో పోలీస్ కళా బందం వారు అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకాన్ని గురించి వారి కుటుంబ సభ్యులకు, తెలిసిన వారికి అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా భద్రత, షీటీమ్ గురించి పాటల రూపంలో వివరించారు. డయల్ 100 ఉపయోగించి, ఏ విధంగా నేరాల నియంత్రణ చేయవచ్చో వివరించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 నెంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోసమైతే 1098కి కాల్ చేసి తమ సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై బి.రాము , కానిస్టేబుల్ రఘువీర్, ఎస్ఓ సంధ్యారాణి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



విద్యార్థులను అవగాహన కల్పిస్తున్న పోలీసులు

విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-ఏర్గట్ల

బాలల దినోత్సవం సందర్భంగా తెలుగు సాహిత్య అకాడమీ , తెలుగు సాహిత్య పరిషత్, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన జాతీయ, రాష్ట్ర స్థాయి సాహిత్య పోటీల్లో ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అభిలాష్, రాజేష్, రూపక్, నవదీప్, వైష్ణవి, రిశ్వంత్ పాల్గొని బహుమతులను గెలుపొందడంతో ఉపాధ్యాయులు వారిని శనివారం అభినందించారు. భవిష్యత్‌లో తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని, మరెన్నో బహుమతులను గెలుపొందాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



నవతెలంగాణ- నవీపేట్

రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కావడంతో మండలంలోని బినోల గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీతో పాటు సన్న రకంధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దివిటి మహేందర్, విజయ్, గంగాధర్, పోశెట్టి, ఖైసరోద్దీన్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హామీ ప్రకారం పింఛన్లు పెంచాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల నిరసన
- 25న ధర్నాలో పాల్గొనాలి



తహసీల్దార్ కార్యాలయంవద్ద నిరసన తెలుపుతున్న వికలాంగులు

నవతెలంగాణ-బోధన్

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో వికలాంగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి, నేడు హామీలను విస్మరించిందని, కావున ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా తక్షణమే వికలాంగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం సాలూర తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సాలంపాడ్, కుమ్మన్ పల్లి గ్రామపంచాయతేల ఎదుట నిరసనచేపట్టారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు గైని రాములు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6వేలు పెన్షన్ పెంచాలని, వితంతువులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు 4వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్ ఇవ్వాలని, ప్రతి నెల 5న పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 25న బోధన సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. వికలాంగులు, బీడీ కార్మికులు, వితంతువులు, వృద్ధులు ఈ ధర్నాకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధర్, కోశాధికారి రామ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి ముంజం సాయిలు, జిల్లా ఉపాధ్యక్షురాలు తోకల నాగలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి గిజ్జ ఎల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు సిరిగిరి దేవదాస్, లక్ష్మి, హైమాది బేగం, సుల్తానా బేగం, లక్ష్మి, గంగామణి, వీరమణి, నర్సవ్వ, పోషవ్వ, లతా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంపాక్ట్ ప్రేరణ తరగతులు

నవతెలంగాణ-గాంధారి

పెట్ సంగం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇంపాక్ట్ ప్రేరణ తరగతులు శనివారం నిర్వహించారు. గంపనాగేశ్వరావు వారి సంస్థ ప్రేరణ తరగతులు నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయుడు కుమారా స్వామి తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు ఎలా చదవాలి, విజ్ఞాన్ని ఎలా సంపాదించాలి, పదవ తరగతి లో అధిక గ్రేడ్ ఎలా పొందాలి అని వివరించారు. తల్లి దండ్రుల ఆశయాలను, ఉపాధ్యాయుల కృషిని నెరవేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నేటి నుంచి భీమన్న ఉత్సవాలు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం (2వ పంథా) ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలు ఈ నెల 24 నుంచి 26వ వరకు నిర్వహించనున్నట్లు సంఘ పెద్దలు శనివారం తెలిపారు. ఈ నెల 25న బీమన్న గదల ఊరేగింపు, 26న అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని ఆయా కుల సంఘాల పెద్దలు, సంఘ సభ్యులు, యువజన సంఘం నాయకులు ఉత్సవాల్లో పాల్గొనాలని సంఘం పెద్దలు కంచు గంగాధర్, ఎర్రోళ్ల విజయ్ తెలిపారు. కార్యక్రమంలో కంచు ముత్యం, కంచు సతీష్, శ్రవణ్ పాల్గొన్నారు..

బోర్ వేయించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివపగర్

సదాశివనగర్ మండల కేంద్రంలోని ఎస్సీ , బిసి కాలనీలలో నాలుగు చోట్ల నీటి సౌకర్యం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని వారి సౌకర్యార్థం బోర్లు వేయించి మోటార్లు బిగించారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నీటి సమస్యల తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మాజీ ఎంపీటీసీ పాపనోళ్ల బీరయ్య, సీనియర్ నాయకులు వడ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విద్య బోధన చేశానని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేశానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనవుతానని పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని పీఆర్టీయూ భవన్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట జిల్లాలోని మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన తాను 22 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సేవ చేశానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వీఎంఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి 500 స్కూళ్లలో సేవలందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డానని తెలిపారు. 12 ఏళ్లుగా పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి పాటుపడ్డానని అన్నారు. 2022లో ఉపాధ్యాయ పదవికి వీఆర్ఎస్ తీసుకొని ఎమ్మెల్సీగా పోటీకి సిద్ధపడ్డానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి శాసనమండలి వేదిక చేసుకుని పాటుపడతానని అన్నారు. తనకు అవకాశం ఇప్పించి ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం, 317 జీవో బాధితుల పక్షాన, సీపీఎస్ రద్దు కోసం పాటుపడతానని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, కిషన్ తోపాటు రాష్ట్ర అసోసియేట్ నాయకులు రచ్చ మురళి, హైదరాబాద్ పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయం



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిర్విరామ కృషి చేయడం అభినందనీయమని బిజెపి జిల్లా కార్యదర్శి జివి నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు లు అన్నారు. పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా విద్య, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షనీయమని పట్టుబట్టి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరి చేయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా విద్య వైద్యంపై ప్రతేక శ్రద్ధ పెట్టి మానవత్వాన్ని చాటుకున్నారని అన్నారు. పాఠశాలలో సౌకర్యాలు, భోజన వసతి బాగుండాలని అందుకు తగ్గట్టు గా పనిచేశారని అన్నారు. ముఖ్య మంత్రి, మంత్రుల, అధికారులచుట్టూ తురుగుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరి చేయించడం వల్ల నియోజకవర్గ ప్రజల తరుపున ప్రతేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిజెపి కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు రోహిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, పులి యుగంధర్, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు
- మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల మద్నూర్ మండలానికి కేటాయింపు
- త్వరలో 20 ఎకరాల పరిధిలో భూమి పూజ

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటును మద్నూర్ మండలానికి కేటాయించారు. ఈ పాఠశాల మద్నూరు గ్రామ శివారు పరిధిలోని సోమలింగాల గుట్ట ప్రాంతంలో 20 ఎకరాల పరిధిలో ఏర్పాటు చేసేందుకు త్వరలోనే భూమి పూజ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెనుకబడ్డ జుక్కల్ నియోజకవర్గంలో ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క రకమైన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లను మంజూరు చేయించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈపాటికి బిచ్కుంద మండలంలో అడ్వాన్స్ టెక్నాలజీ ఐటిఐ ఆరు కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఎడ్యుకేషనల్ కాలేజ్ కోసం ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్టు తెలిపారు. నిజాంసాగర్ మండలానికి టూరిజం కేంద్రం కౌలాస్‌కిలను ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో హెల్త్ నూతన విధానం తీసుకువచ్చి మెడికల్ టెక్నికల్‌గా నియోజకవర్గ ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. బిచ్కుంద మండలానికి శశ్యామలం చేసేందుకు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న అంతరాష్ట్ర లేని ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. సాగునీటి సౌకర్యం మెరుగుపరుస్తే అనేక రకాల అభివృద్ధి పనులు కొనసాగుతాయని, ఈ విధమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ధరస్ సాయిలు, ఎమ్మెల్యే ప్రత్యేక పిఏ మహేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

సమన్వయ పర్యవేక్షణ కమిటీలో నౌషా నాయక్ ఎన్నిక

నవతెలంగాణ-బిచ్కుంద

జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీలో సభ్యునిగా సీనియర్ గిరిజన నాయకులు నౌషా నాయక్‌కు చోటు దక్కింది. శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నౌషా నాయక్ మాట్లాడుతూ.. జిల్లా మరింత ప్రగతి సాధించేలా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులకు తన వంతుగా సలహాలు సూచనలు ఇచ్చి అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే సలహాలు సూచనలు తీసుకొని ముందుకు నడుస్తానని పేర్కొన్నారు.

మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వరం

డిసెంబర్ 1న హైదరాబాదులో జరగనున్న మాలల సింహగర్జన వాల్‌పోస్టర్లను శనివారం నగరంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌజ్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జనలో జిల్లాలోని మాలలు అదరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమితి కో-కన్వీనర్లు నీరడి లక్ష్మణ్, కేశ్పల్లి రవి, సుంకరి మోహన్, పులి జైపాల్, అనంత్, కామారెడ్డి కన్వీనర్ బంగారు సాయిలు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్ పాల్గొన్నారు.

ర్యాంకుల కోసం ప్రాణాలతో చెలగాటం

పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కార్పొరేట్ కాలేజీల్లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా స్పందించాలని పీడీఎస్‌యు నాయకులు డిమాండ్‌చేశారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీలు ర్యాంకుల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. శనివారం హైదరాబాద్ శ్రీచైతన్య విద్యార్థి కౌశిక్ రాఘవ ఆత్మహత్య చేసుకుని మరణించడానికి కాలేజీ యాజమాన్య ఒత్తిడే కారణమన్నారు. శ్రీ చైతన్య నారాయణ తదితర కార్పొరేట్ కాలేజీలు ర్యాంకుల కోసం విద్యార్థులపై అధిక ఒత్తిడిని కలిగిస్తూ వేధిస్తున్నాయన్నారు. మార్కులు ర్యాంకుల కోసం కార్పొరేట్ కాలేజీల వేధింపులను తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వరుసగా ఈ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ ఏసు నమో చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు కూడా మార్కులు ర్యాంకులే ముఖ్యమైనట్టుగా భావిస్తుండడం బాధాకరమన్నారు. కార్పొరేట్ కాలేజీలల్లో తనిఖీలు చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలను మూసివేయాలన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మహిపాల్, నాయకులు నశీర్, సమీర్,శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మధ్య
మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

- కార్మికుల కష్టాలలో పాలుపంచుకుంటున్న చైర్‌పర్సన్
- మున్సిపల్ కార్మికుల సంఘం (సిఐటియు) కార్యదర్శి రాజనర్సు

నవతెలంగాణ-కామారెడ్డి

మున్సిపల్ చైర్పర్సన్ ఇందు ప్రియా జన్మదిన వేడుకలను మున్సిపల్ కార్మికుల మధ్య శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్క కార్మికులు కృషి చేయాలని కార్మికులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు మాట్లాడుతూ.. ప్రస్తుత చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియా ఈ మధ్య కాలంలో సానిటేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బిక్షపతి అనే కార్మికునికి కంటికి గాయం గాక చైర్పర్సన్ దగ్గరుండి కార్మికుని హైదరాబాద్ తీసుకెళ్లి ఎల్వీఆర్ ఆసుపత్రిలో చికిత్స చయించడం, ఆర్థిక సాయం అందించడం కార్మికులు మరవలేకపోతున్నారన్నారు.

ప్రస్తుతం మాకు మున్సపల్ నుంచి ఇచ్చే బట్టలు గాని సబ్బులు ఇంకా ఇతరాత్ర వస్తువులు నాణ్యమైనవి ఇప్పించేందుకు ఆమె కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఆమె వెంటనే స్పందించి మా వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తూ ఆర్థిక సహాయాన్ని సైతం అందిస్తూ మమ్మల్ని తమ కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి, పంపరి లతా శ్రీనివాస్, మున్సిపల్ కార్మిక నాయకులు, ప్రభు, ప్రభాకర్, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కార్మికులు

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

- ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలి
- పీవైఎల్, పీఓడబ్ల్యు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే సంధ్యారాణి, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య పరీక్ష సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఏరియా హాస్పిటల్‌లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వాస్పిటల్స్‌లో మౌలిక వసతులు కల్పించి డాక్టర్లకు నర్సులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఫీజుల దోపిడిని అరికట్టి, టెస్టుల మందుల పేర్లతో చేస్తున్న వసూళ్లను నియంత్రించాలన్నారు. అనవసరమైన ఆపరేషన్ చేయడాన్ని నియంత్రించాలని, ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్కు తరలించే పిఆర్ఓ సిస్టంను, మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వం నియంత్రణ ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు లలిత,అమూల్య, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి దండు మహేష్ నాయకులు రాజు, మహిళా నాయకులు రజిత, అక్షయ, దేవిక, రాజశ్రీ, నరసవ్వ, బేగం తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

బాధిత కుటుంబన్ని పరామర్శించిన ఎంపీ సురేష్ శెట్కార్

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ తల్లి తీగల సతేమ్మ గత వారం రోజుల క్రితం మరణించింది. బాధిత కుటుంబన్ని జాహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ ఆయన స్వగృహంలో శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయం చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు,నాయకులు అనంత రెడ్డి, అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్, ఆశబోయిన శ్రీనివాస్, మధు, గోపాల్ రెడ్డి, షమ్మీ తదితరులు ఉన్నారు.

వంటగ్యాస్ వినియోగంపై అవగాహన



గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డిస్ట్రిబ్యూటర్

నవతెలంగాణ-ఆర్మూర్

ఏరియా హెచ్‌పిసి కంపెని ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ వంశీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వంటగ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన మెళకువల గురించి వంశీ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ కోటపాటి నరసింహం నాయుడు శనివారం పట్టణంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ (బాలికల-1) క్యాంపస్‌లో సేఫ్టీ క్లినిక్" నిర్వహించారు. గ్యాస్ వినియోగదారులు వంటగదిని సురక్షితంగా ఏ విధమైన జాగ్రత్తలతో ఉంచుకోవాలో వివరించారు. విద్యార్థులకు నేర్పడంద్వారా వారి తల్లిదండ్రులకు చెప్పడమే కాకుండా భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. అన్ని పాఠశాలలో , కాలేజీలలో సేఫ్టీ క్లినిక్ లు నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. కార్యక్రమంలో వంశీ గ్యాస్ మేనేజర్ రవి, డెలివరీ మ్యాన్ భూమేశ్వర్, రుక్మాజీ తదితరులు పాల్గొన్నారు.